# జనరల్ స్టడీస్

## సైన్స్ అండ్ టెక్నాలజీ

# ప్రతిభ

★ సమాచార రంగాన్ని ఉన్నత దశకు తీసుకెళ్లిన 'ఫైబర్ ఆప్టిక్స్' పితామహుడిగా ఎవరిని సంబోధిస్తారు? **జ: 4**
1) సి.వి.రామన్ 2) మేఘానంద్ సాహా
3) చంద్రబోస్ 4) నరిందర్‌సింగ్ కపానీ

★ ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించగల, అణ్వస్త్ర సహిత క్షిపణి Agni-IV వ్యాప్తి ఎంత? **జ: 2**
1) 3000 కి.మీ. 2) 4000 కి.మీ. 3) 5000 కి.మీ. 4) 6000 కి.మీ.

# అతి పెద్ద కృత్రిమ సూర్యుడు ఎక్కడున్నాడు?

**1.** ఐఐటీ (IIT) - రూర్కీ శాస్త్రవేత్తలు ఏ పండ్లను ఉపయోగించి చౌకైన, అధిక దక్షత ఉన్న సోలార్ సెల్స్‌ను తయారుచేశారు?
1) అల్ల నేరేడుపండ్లు 2) నేరేడుపండ్లు
3) పనస 4) ఖర్జూర

**2.** 2017 జూన్ 19 నాటికి వెయ్యిరోజుల ప్రస్థానాన్ని పూర్తి చేసిన ఇస్రో మిషన్ ఏది?
1) చంద్రయాన్ 2) మంగళ్‌యాన్
3) కలాంశాట్ 4) ఆర్యభట్ట

**3.** కిందివాటిలో జి.ఎస్.ఎల్.వి - మార్క్-III కి సంబంధించి సరైంది ఏది?
1) నాలుగు టన్నుల బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహాలను GTO కక్ష్యలో ప్రవేశపెట్టగలదు.
2) మూడు, చివరి అంచెల్లో దేశీయ క్రయోజెనిక్ ఇంజిన్‌లో C25 ఉంటుంది.
3) 2017 జూన్ 5 న తొలిసారి విజయవంతంగా 3136 కేజీల GSAT - 19 ఉపగ్రహాన్ని దీని ద్వారా ప్రయోగించారు.
4) పైవన్నీ



**4.** అంటార్కిటిక్ వలయంలో భారత్ ఏర్పాటుచేసిన మూడో పరిశోధన స్థానం ఏది?
1) దక్షిణ గంగోత్రి 2) మైత్రి
3) భారతి 4) పైవన్నీ

**5.** భారతదేశ భిన్న భౌగోళిక వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వివిధ ప్రాంతాల్లో నెలకొల్పుతున్న 'డాప్లర్ వెదర్ రాడార్' (DWR) నెట్‌వర్క్‌కి అవసరమైన రాడార్లను భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ తయారు చేస్తోంది. వీటి నిర్మాణానికి కావాల్సిన పరిజ్ఞానాన్ని అందిస్తోంది ఎవరు?
1) సీఎస్ఐఆర్ 2) ఇస్రో
3) నాసా 4) భారత వాతావరణ శాఖ

**6.** నాసా ప్రయోగించిన అత్యంత తేలికైన ఉపగ్రహం 'కలాంశాట్' ముఖ్యమైన విధి ఏమిటి?
1) వాతావరణ పరిశీలన
2) అంతరిక్షంలోని వికిరణాన్ని కొలవడం
3) కాస్మిక్ కిరణాల అధ్యయనం
4) సమాచార ప్రసారం

**7.** ఎయిర్ టు ఎయిర్, బియాండ్ విజువల్ రేంజ్ రకానికి చెందిన క్షిపణులను దేని సహాయంతో, చండీపూర్లో ఇటీవల పరీక్షించారు?
1) నిశాంత్ 2) చేతక్ 3) సుఖోయ్ 4) తేజస్



– రచయిత
డి. అనంత రామకృష్ణ
విషయ నిపుణులు

**8.** ఇస్రో పీఎస్ఎల్‌వీ సీ-38 రాకెట్ ద్వారా 2017 జూన్ 23 న ప్రయోగించిన 31 ఉపగ్రహాల్లో NIUSAT ఉపగ్రహం ప్రత్యేకత ఏమిటి?
1) దీన్ని కన్యాకుమారికి చెందిన నూరుల్ ఇస్లాం యూనివర్సిటీ రూపొందించింది.
2) 15 కేజీల రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం
3) వ్యవసాయ పంటల పరిశీలన, విపత్తు నిర్వహణకు తోడ్పడుతుంది
4) పైవన్నీ

**9.** ఇండో - రష్యన్ భాగస్వామ్యంతో తయారైన, ప్రపంచంలోనే మొదటి హైబ్రిడ్ 'ఏరోబోట్' (aeroboat) దేనిపై ప్రయాణిస్తుంది?
1) భూమి 2) నీరు 3) మంచు, ఇసుక 4) పైవన్నీ

**10.** ఇస్రో జీశాట్ - 9 లేదా దక్షిణాసియా ఉపగ్రహంలో టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్‌గా వాడిన ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ విషయంలో సరైంది ఏది?
1) సౌరశక్తిని విద్యుత్ శక్తిగా మార్చి, అంతరిక్షంలో రాకెట్ వేగాన్ని పెంచుతుంది
2) రాకెట్ ప్రయోగ ఖర్చును తగ్గించడమే కాకుండా గ్రహాంతర, సుదూర అంతరిక్షయానం చేయడానికి
3) ఈ వ్యవస్థను ప్రస్తుతం రష్యా, అమెరికా స్పేస్ ఏజెన్సీలు మాత్రమే ఉపయోగిస్తున్నాయి
4) పైవన్నీ

**11.** ఇస్రో ప్రయోగించిన అత్యంత బరువైన రాకెట్ ఏది?
1) GSLV-MK III-D1 2) PSLV-C38
3) GSLV-F05 4) PSLV-C37

**12.** నౌకాశ్రయాలను (హార్బర్స్) సురక్షితంగా ఉంచేందుకు మందుపాతరలు, జలాంతర్గాములను గుర్తించి ధ్వంసం చేసే సామర్థ్యం ఉన్న రెండు మైన్ స్వీపర్లను భారతీయ నేవీ ఇటీవల ఉపసంహరించింది. అవి ఏవి?
1) ఐఎన్ఎస్- కార్వార్ 2) ఐఎన్ఎస్ - కాకినాడ
3) ఐఎన్ఎస్ - కొంకణ్ 4) 1, 2

**13.** అత్యధిక ఉపగ్రహాలను ఒకే ప్రయోగంలో ప్రయోగించిన పీఎస్ఎల్‌వీ-సీ37 రాకెట్, ఎన్ని విదేశీ ఉపగ్రహాలను వివిధ కక్ష్యల్లో ప్రవేశపెట్టింది?
1) 104 2) 103 3) 101 4) 102

**14.** కిందివాటిలో IRNSS ఉపగ్రహ వ్యవస్థకు సంబంధించి సరైంది ఏది?
1) దీనికి మరొక పేరు NAVIC (నావిక్)
2) కాలం, స్థానాలను గుర్తించడానికి ఏడు ఉపగ్రహాల్లో మొత్తం 27 అటామిక్ (పరమాణు) గడియారాలను వినియోగించారు
3) భారత భూభాగంతోపాటు మరో పదిహేనువందల కిలోమీటర్ల దూరంలోని ప్రదేశాన్ని వీక్షిస్తుంది
4) పైవన్నీ

**15.** పరమ్ - ఇషాన్ అనేది ఒక ...?
1) రాడార్ 2) సూపర్ కంప్యూటర్
3) సోనార్ 4) క్షిపణి

**16.** INDIGO లేదా LIGO - ఇండియా ప్రాజెక్టులో వేటిని అధ్యయనం చేయనున్నారు?
1) లేజర్ కిరణాలు 2) ఎక్స్ కిరణాలు
3) గురుత్వ తరంగాలు 4) పరారుణ కిరణాలు

**17.** ప్రపంచంలోనే అతిపెద్ద, కృత్రిమ సూర్యుడిని ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) అమెరికా 2) జర్మనీ 3) ఇజ్రాయెల్ 4) రష్యా



**18.** వ్యర్థ పదార్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే అతి పెద్ద పవర్ ప్లాంట్‌ని ఎక్కడ నెలకొల్పారు?
1) దిల్లీ 2) చెన్నై 3) అహ్మదాబాద్ 4) సూరత్

**19.** ఏ రకమైన క్షిపణులకు K-శ్రేణి లేదా కలాం - శ్రేణి క్షిపణులని పేరు?
1) గగనతలం నుంచి గగనతలానికి ప్రయోగించేవి
2) గగనతలం నుంచి ఉపరితలానికి ప్రయోగించేవి
3) జలాంతర్గాముల నుంచి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణులు
4) బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణులు

**20.** ఇస్రో, నాసా సంయుక్తంగా ప్రయోగించనున్న మిషన్ పేరేమిటి?
1) నిసార్ 2) హిసార్ 3) ఇండిగో 4) ఇస్నా

**21.** దేశీయంగా ఉత్పత్తి చేసిన 'సోహమ్' అనే వినికిడి యంత్రం ఏ వయసు వారికి ఉపయోగపడుతుంది?
1) నవజాత శిశువులకు 2) బడికి వెళ్లే పిల్లలకు
3) మధ్య వయస్కులకు 4) వృద్ధులకు

**22.** భారతదేశంలోని అతిపెద్ద ఆప్టికల్ టెలిస్కోప్ ARIES (ఆర్యభట్ట రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అబ్జర్వేషనల్ సైన్సెస్)ను ఎక్కడ స్థాపించారు?
1) డార్జిలింగ్ 2) నైనిటాల్ 3) సిమ్లా 4) డెహ్రాడూన్

**23.** 'మంగళ్‌యాన్' లేదా మామ్‌లోని పేలోడ్స్-
1) మార్స్ కలర్ కెమెరా
2) మీథేన్ సెన్సార్ ఫర్ మార్స్
3) మూన్ ఇంపాక్ట్ ప్రోబ్ 4) 1, 2

**24.** భారతీయ ఖగోళ శాస్త్రవేత్తలు కనిపెట్టిన అతిపెద్ద గెలాక్సీల సూపర్ క్లస్టర్‌కు ఏ పేరు పెట్టారు?
1) పార్వతి 2) దుర్గా 3) సరస్వతి 4) లక్ష్మి

**25.** గ్రామాలు, పట్టణాల్లో ఎంత విస్తీర్ణం మేరకు పశుగ్రాసం లభ్యమయ్యే అవకాశముందో అంచనా వేసేందుకు 'అముల్' అనే పాడి అభివృద్ధి సంస్థ దేనితో ఒప్పందం కుదుర్చుకుంది?
1) నాసా 2) ఇస్రో 3) డీఆర్‌డీఓ 4) CSIR

**26.** భారత్ ఎంటీసీఆర్ (మిస్సైల్ టెక్నాలజీ కంట్రోల్ రిజిమ్)లో పూర్తిస్థాయి సభ్యత్వాన్ని పొందిన నేపథ్యంలో బ్రహ్మోస్ క్షిపణి వ్యాప్తిని 290 కి.మీ. నుంచి ఎంతకి పొడిగించారు? (కి.మీ.లలో)
1) 400 2) 450 3) 500 4) 550

**27.** భారతదేశ తొలిఅంతరిక్ష ఖగోళ పరిశోధనశాల ఏది?
1) కల్పన 2) ఆర్యభట్ట 3) ఆస్ట్రోశాట్ 4) కార్టోశాట్

**28.** ఏ భారతీయ శాస్త్రవేత్త పేరు మీద అమెరికా 1999 లో ఒక అంతరిక్ష పరిశోధనశాలను అంతరిక్షంలోకి ప్రయోగించింది?
1) సి.వి.రామన్ 2) సుబ్రమణ్యన్ చంద్రశేఖర్
3) సత్యేంద్రనాథ్ బోస్ 4) జయంత్ నార్లీకర్

**జవాబులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-1 | 6-2 | 11-1 | 16-3 | 21-1 | 26-2 |
| 2-2 | 7-4 | 12-4 | 17-2 | 22-2 | 27-3 |
| 3-4 | 8-4 | 13-3 | 18-1 | 23-4 | 28-2 |
| 4-3 | 9-4 | 14-4 | 19-3 | 24-3 | |
| 5-2 | 10-4 | 15-2 | 20-1 | 25-2 | |

# ఉద్యోగాలు Jobs

## ఇస్రో

ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) లైట్ వెహికల్ డ్రైవర్, హెవీ వెహికల్ డ్రైవర్, స్టాఫ్ కార్ డ్రైవర్ పోస్టులను భర్తీ చేయనుంది.

- ఖాళీలు: లైట్ వెహికల్ డ్రైవర్ - 50.
- హెవీ వెహికల్ డ్రైవర్ - 76.
- స్టాఫ్ కార్ డ్రైవర్ - 2.
- అర్హత: ఎస్ఎస్‌సీ/ మెట్రిక్ లేదా తత్సమాన ఉత్తీర్ణతతో పాటు లైట్ వెహికల్/ హెవీ వెహికల్ డ్రైవింగ్‌లో మూడేళ్ల అనుభవం అవసరం. స్టాఫ్ కార్ డ్రైవర్ పోస్టుకు పబ్లిక్ సర్వీస్ బ్యాడ్జ్ కలిగి ఉండాలి.
- వయసు: 28 ఆగస్టు 2017 నాటికి 35 ఏళ్లకు మించ కూడదు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, ఓబీసీ అభ్యర్థులకు మూడు సంవత్సరాలు మినహాయింపు లభిస్తుంది.
- ఎంపిక: రాతపరీక్ష, స్కిల్ టెస్ట్ ఆధారంగా.
- పరీక్షా కేంద్రాలు: అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, డెహ్రాడూన్, గువహటి, హైదరాబాద్, కోల్‌కతా, న్యూ దిల్లీ, తిరువనంతపురం.
- పరీక్షా విధానం: పరీక్షలో పార్ట్ - ఎ, పార్ట్ - బి, పార్ట్ - సి, పార్ట్ - డి అనే నాలుగు విభాగాలు ఉంటాయి. పార్ట్ - ఎ కింద 50 మార్కులకు మోటార్ వెహికల్స్ చట్టం - 1939, అందులోని సవరణలకు సంబంధించిన ప్రశ్నలు ఇస్తారు. పార్ట్ - బి 15 మార్కులకు ఇంగ్లిష్ గురించి ఉంటుంది. పార్ట్ - సిలో 15 మార్కులకు అరిథ్‌మెటిక్ ప్రశ్నలు అడుగుతారు. పార్ట్ - డిలో 20 మార్కులకు జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన ప్రశ్నలు ఇస్తారు.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- రాతపరీక్ష తేదీ: 26 నవంబరు
- చివరి తేదీ: ***28 ఆగస్టు***
- వెబ్‌సైట్: **www.isro.gov.in**

**మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ**
pratibhadesk@eenadu.net

## తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్

హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాలోని డీసీసీబీల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: డిగ్రీతోపాటు సీఏఐఐబీ/ డీబీఎఫ్/ కో-ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డిప్లొమా/ పీజీడీసీఆర్ఎస్ లేదా చార్టర్డ్/ కాస్ట్ అకౌంటెంట్ లేదా ఏదైనా పీజీ ఉత్తీర్ణత, బ్యాంకింగ్ రంగంలో మిడిల్/ సీనియర్ స్థాయిలో ఎనిమిదేళ్ల అనుభవం అవసరం.
- వయసు: 55 ఏళ్లకు మించకూడదు.
- దరఖాస్తు: ఆగస్టు 31 వ తేదీలోపు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- చివరి తేదీ: ***7 సెప్టెంబరు.***
- వెబ్‌సైట్: **www.tscab.org**

## ప్రొఫెసర్లు

చండీగఢ్‌లోని పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ కింది ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ప్రొఫెసర్లు - 32.
- అసిస్టెంట్ ప్రొఫెసర్లు - 51.
- అసోసియేట్ ప్రొఫెసర్ (రేడియోథెరపీ) - 1.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***25 ఆగస్టు***
- వెబ్‌సైట్: **www.pgimer.edu.in**

## ప్రొబేషనరీ అసిస్టెంట్లు

కెనరా బ్యాంకుకి చెందిన కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ క్లరికల్ కేడర్‌లో ప్రొబేషనరీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనుంది.

- హైదరాబాద్‌కి కేటాయించిన పోస్టులు: 5
- అర్హత: ఏదైనా డిగ్రీ
- వయసు: 1 మే 2017 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ✪ చివరి తేదీ: ***14 ఆగస్టు***
- వెబ్‌సైట్: **www.canfinhomes.com**